05ATP27_05ATP27.qxd 18-07-2023 PM 10:44 Page 1



# ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

### - బీఎల్ఓ శిక్షణలో తహశీల్దార్ బి.ఈరమ్మ



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ బి.ఈరమ్మ

**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త :**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు నెలరోజులపాటు ఇంటింటి సర్వేను పకడ్బందీ గా నిర్వహించాలని తహశీ ల్దార్ బి.ఈరమ్మ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర సూచించారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని బీఎల్ఓలకు ఇంటింటి సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలోని డోర్ నంబర్లు, అడ్రసు లేని ఓటర్ల చిరునామాలు తెలుసుకోవాలని సూచించారు. ఒకే డోర్ నంబర్ పరిధిలో 10 మించి ఓటర్లు ఉంటే వారి పూర్తి వివరాలు తెలుసుకొని వారు స్థానికంగా ఉన్నారా లేదా అన్న వివరాలు సేకరించాలన్నారు. కొత్తగా వచ్చిన ఓటరు నమోదు దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ యం.బి.సాయిక్రిష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నెరమెట్లలో జననన్న సురక్ష ప్రత్యేక క్యాంపు

### - 180 మంది లబ్దిదారులకు సర్టిఫికేట్లు పంపిణీ



లబ్దిదారులకు సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 18 ప్రభాత వార్త :** మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో మంగళ వారం సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి అధ్యక్షతన జననన్న సురక్ష ప్రత్యేక క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 180 మంది లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, ఎంపీటీసీ శోభా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అర్హతుండీ ఎవరూ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందకుండా ఉండరాదన్న ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉచితంగా సర్టిఫికేట్లను అందిస్తోందన్నారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, వైకేపీ సీసీ ఖాజా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బడుగుల హక్కులకోసం పోరాడిన నేత వీకే ఆదినారాయణరెడ్డి

### - చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన సీపీఐ

### - వీకేతో కలిసి పనిచేసిన కమలపాడు పక్కీరప్పకు సన్మానం



వీకే ఆదినారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



ఆలయతో కలిసి పనిచేసిన కమలపాడు పక్కీరప్పను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 18 ప్రభాత వార్త :**

భూస్వాముల కుటుంబంలో జన్మిం చినా బడుగు, బల హీనవర్గాల అభ్యున్నతి, హక్కులకోసం పోరాడిన నేత దివం తగత కమ్యూనిస్టు యోధుడు వీకే ఆదినారాయణరెడ్డి అని సీపీఐ తాలుకా కార్యదర్శి జి.మల్లి కార్జున అన్నారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో మంగళవారం వీకే 26వ వర్ధంతిని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీకేతో కలిసి ఉద్యమాల్లో పనిచేసినటువంటి వజ్రకరూరు మండలం కమల పాడుకు చెందిన పక్కీరప్పను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాకు సాగునీరు రావాలని, దున్నేవాడికే భూమిమీద హక్కు వుండాలని, కూలీలకు గిట్టుబాటు కూలీ ఇవ్వాలని పోరాడుతూ ఆయన చేసిన ప్రాణ త్యాగం, సేవలను జిల్లా ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. వీకే వారానికి ఒకరోజు ఉరవకొండకు ప్రాంతానికి వచ్చి సభలు, సమావేశాలు నిర్వహించేవారన్నారు. ఆయన ఆశయాలను ముందు కు తీసుకెళ్లడం మన బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు గెన్నే మల్లేసి, ఎం.బి.చెన్నరాయుడు, డి.సుల్తాన్, బోయ హనుమంతు, మహిళా సమాఖ్య నాయకులు ఎం.వనూ ్నరమ్మ, నాగలక్ష్మి, పొట్టిపాడుశాఖ కార్యదర్శి వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు..

# గడప గడప కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ కాలనీ సమస్యలను పరిష్కరించరా..?

### - నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్యక్షులు జయకుమార్



ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు

**అమరాపురం,జూలై 18,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ కాలనీలో ప్రధాన సమస్యలను ప్రజలను వేదిస్తున్నాయని,వీటిని సరిష్కరించరా అని ఎఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పర్యటించగా స్థానిక మహిళలు ఇందిరమ్మ కాలనీలోని మురికి నీరు పారుతండడంతో అపరిశుబ్రంగా ఉంది అని,రోగాల భారిన పడి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారని ఇందిరమ్మ కాలనీలో నెలకోన్న సమస్యలను ఈఒకి చెప్పి పరిష్కరింయమని వెల్లడం విడ్డురంగ ఉందని ఈ సమస్యలను పరిష్కరించకపోతో గ్రామ సచివాలయం మందు ధర్న చేస్తామని ఈయన పేర్కోన్నారు.రోళ్ల ఎంపీపీ కవిత విజయ రంగే గౌడ్లు స్థానిక ఎమ్మెల్యే ఆక్రమాలపై,అవినీతిపై మాట్లాడితే ఏ మాత్రం స్పందించ కుండా ఉండడం హస్య స్పందంగా ఉందన్నారు.

# పెట్రోల్ పోసి యువకుడికి నిప్పు

### - చికిత్స పొందుతు మృతి



మృతి చెందిన యువకుడు రంగనాథ్

**అమరాపురం, జూలై 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలో కె,శివరం గ్రామం నందు కదురప్ప కుమారుడు రంగనాథ్ (17) అనే యువకుడిపై ఆదే గ్రామానికి చెందిన శివలింగప్ప కుమారుడు మహంతేష్ (19) తాగిన మైకంలో పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో తీవ్రగాయాల పాలై బెంగళూరులోని విక్టోరియా అసుపత్రిలో చికిత్స పోందుతూ సోమవారం మృతి చెందిన సంఘటన చోటుచేనుకోంది.ఎస్ ఐ వెంకటేశ్వర్లు అందిచిన సమాచారం మేరకు మహంతేష్‌కు తాగుడుతో పాటు సిగరెట్ల కాల్చడం అలవాటు ఉన్నందున బస్టాండ్‌లో మందు తాగి,సిగరెట్ కాల్చుతండగా ఆదేసమంలో రంగనాథ్ అక్కడికి వచ్చి ఈ దురలవాట్లను మీ ఇంటిలో చెబుతానననడంతో తాగిన మైకంలో ఉన్న మహంతేష్,రంగనాథ్‌పై పెట్టి అంగడిలో అమ్మడానికి పెట్టిన పెట్రోల్‌ను చల్లి నిప్పుపెట్టడంతో చుట్టు పక్కల వాళ్ల గమనించి ఆ నిప్పును ఆర్పారు.తక్షణం 108 ద్వారా అసుపత్రికి తరలించారు.గ్రామ విఆర్వోఓ సమాచారం మేరకు ఎస్ఐ వెంకటూశ్వర్లు ముద్దాయిని అదుపులోకి తీసుకోని హత్యయత్నం కింద కేసు నమోదు చేసుకోని అతనిని రిమాండ్‌కు పంపించారు.అయితే భాదితుడు విక్టోరియా అసుపత్రిలో చికిత్స పోందుతు మృతి చెందడంతో మడకశిర సిఐ సురేష్ బాబు,అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు మహంతేష్‌పై హత్య కేసును నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# గ్రంథాలయాల ఆభివృద్ధికి కృషి చేస్తాం



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూలై 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గ్రంథా లయాన్ని జిల్లా గ్రం థాలయ కార్యదర్శి రమా ఆకస్మికంగా సందర్శించి రికార్డు లను పరిశీలించారు. అదేవిధంగా గ్రంథా లయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.గ్రంథాలయ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వివిధ పోటి పరిక్షల్లో పాల్గొనే యువత గ్రాంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కొరారు. ఈకార్యక్రమంనందు లైబ్రరియన్ఇబ్రహిమ్,సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

# గౌడనకుంటలో ఎలుగుబంట్ల సంచారం



ఎలుటుబంట్ల సంచార దృశ్యం

**అమరాపురం,జూలై 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలో గౌడనకుంట గ్రామం నందు పగటి పూటనే రెండు ఎలుగుబంట్లు సంచరించడం పట్ల గ్రామ ప్రజలు బయందోళనకు గురి అవుతున్నారు. ఈ ప్రాంతంలో ఎప్పుడు కూడా ఇలంటి ఎలుగుబంట్ల సంచారాన్ని చూడలేదని ఒక్కసారిగి రెండు ఎలుగుబంట్లు ఒకటిపై ఒకటి దూసుకోని రావడంతో ఆప్రాంతంలో ఉన్న కాంతరాజు ఇంట్లో ఉన్న మహిళలు పారిపోయే పరిస్థితి సీసీ కేమారాలలో రికార్డు అయిన దృశ్యం వైరల్‌గా మారింది.సంబందిత ఆధికారులు చోరవ తీసుకోని ఎలుగుబంట్ల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వైకాపా నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం

### - పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**రొద్దం,జూలై 18,ప్రభాతవార్త:**

వైకాపా నిరంకుశ పాలనకు అన్ని వర్గాల వారు కలసి రిబోవు రోజుల్లో చరమ గీతం పాడుదామని తెదేపా నియో జకవర్గ మహిళా కమిటీ సమావేశం లో సుబ్బరత్నమ్మ పిలుపు నివ్వడం జరిగింది.మంగళవారం సుబ్బరత్నమ్మ స్వగ్రామం ఆర్ కొట్టాలలో నియోజక వర్గంలోని ఐదు మండలాల మహిళా కన్వీనర్లు,ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు కలసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మేనిఫెస్టో విడుదల చేశారు. తల్లికి వందనం,ఆడబిడ్డ విధి,సంవత్స రానికి మూడు ఉచిత సిలెండర్లు,మహిళలందరికి ఉచిత బస్సు ప్రయిణం అంతే కాకుండా రైతులకు వ్యవసాయ ఖరు ,లకు ఏటా 20000 అర్థిక సాయం ఇంటింటికి మంచి నీరు,బీసీలకు రక్షణ చట్టం,పేదలను సంపన్నులు చేసే ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం ఇచ్చే విధంగా మేనిఫెస్టోలో తెలియజేయడమైనది అన్నారు.పెనుకొండలో బికె పార్థసారథిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రబాబు నయుడును ముఖ్య మంత్రినీ చేసి అసెంబ్లీలో కూర్చో పెట్టాలని మా మహిళలందరూ అహర్నిసలు కష్టపడి టీడీపీని అధికా రంలోకి తెస్తామన్న ఘంటాపదంగా తెలియజేశారు.జగన్మోహన్‌రెడ్డి పథకాల పేరుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మారే ,శారని ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలకు తీకని అన్యాయం చేసస్తున్నారన్నారు.చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిని చేసుకోంటే రాష్ట్రంలో సంపదను సృష్టించి అనేక సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రన్ని అభివృద్ధి పయనంలో నడిపిస్తార న్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనితను సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని అదే ముఖ్య మంత్రి భార్య, కూతుళ్లకు సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా పోస్టు పెడితే చూసి చూడన ట్లు ఉంటారా అని మండిపడ్డారు.ఎవరైన ప్రశిస్తే భౌతిక దాడులు చేయడం, పోలీసు కేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వం తీరు అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరత్నమ్మ,అనసూయమ్మ, ప్రభావతమ్మ, లీలావతి, నాగమణి, అనురాధ, తులసి, బూబి, లలితమ్మ, శ్రీదేవి, గియత్రి, సుజాతమ్మ, రత్నమ్మ, చంద్రకళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా ప్రతి గ్రామంలో వైద్యుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలి

### - జగనన్న లేవుట్లలో మౌలిక వసతులు కల్పించాలి - జిల్లా ప్రత్యేక అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు







సురక్ష కార్యక్రమంలో పత్రాలను పంపిణి చేస్తున్న దృశ్యం , జగనన్న కాలనీలో ఇళ్లను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**గోరంట్ల,జూలై 18,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా ప్రతి గ్రామంలో వైద్యుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలని సత్య సాయి జిల్లా జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళవాకం మండలంలోని మందలపల్లి గ్రామ సచివాలయంను,ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్,పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్,డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఓపి శాతం పెరగలని ఒక గోప్ప కాన్సెప్ట్‌తో ఫ్యామిలి ఫిజిషియన్ ద్వారా ప్రతి సచివాలయ పరిధిలో ప్రతి పిహెచ్సీ మండలంలో ఆ గ్రామస్తుల వివరాలు సేకరించి సమీపంలోని అంగన్వాడీలు, పాఠశాలలు పరిసరాలలో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.అనంతర ం మల్లాపల్లి మిట్ట హౌసింగ్ కాలనీకా వారం రోజుల లోపు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జగనన్న హౌసింగ్ కాలనీ లబ్దిదారులతో మౌలిక వసతులపై అరా తీశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాగ్యరేఖ,గ్రామ వార్డు నోడల్ అధికారి శివారెడ్డి,హౌసింగ్ పిడి చంద్రమౌలిరెడ్డి,ఆర్డబ్యూఎస్ అధికారి రషీద్ ఖాన్,ఎంపిడిఓ కఘునాథ్ గుప్తా,తహశీల్దార్ రంగనాయకులు మార్కెట్ యార్డు చైర్మన్ వేణుగోపాలరెడ్డి,ఈఈ నాగరాజు,డిఈ శివకుమార్ నాయక్,ఏఈ శ్రీనివాసులు,బుదిలి సర్పంచ్ అంజనేయులు, మల్లాపల్లి సర్పంచ్ శివనంద,పంచాయతీ కన్వీనర్ మల్లికార్జున,అంగన్వాడి సూపర్‌వైజర్ రజిత,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్తవేత్తలు,వ్యవసాయ అధికారులు

**రొద్దం,జూలై 18,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గౌరాజుపల్లి,యం.కొత్తపల్లి గ్రామాల యందు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రామసుబ్బయ్య,డాక్టర్ రవి కిషోర్ మరియు పెనుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు కే.స్వయంప్రభ పత్తి పంటను పరిశీలించడం జరిగింది.పత్తి పంట పరిశీలన తర్వాత రైతులతో సమివేశమైన శాస్త్రవేత్తలు పత్తి పంట మార్చి మరియు ఏప్రిల్ నెలలో కాకుండా జూన్ మరియు జూలై నెలలలో సాగు చేయాలని సూచించారు.అలాగే తెలికపాటి ఇసుక నెలలు మరియు ఎర్ర నెలలో పత్తి పంట సాగుకు అనుకూలం కాదని వారు తెలిపారు.పత్తి పంటలో మంచి దిగుబడి పొందడానికి ప్రధానంగా పరైన ఎరువులు మరియు సూక్ష్మ పోషకాల యాజమాన్యం పాటించాలని వారు తెలిపారు.పత్తి పంటకు దుక్కిలో 159 కెజిఎస్ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్,అలాగే పైపాటుగా 30,60,90 రోజులలో 35 కిలోల యూరియా మరియు 15 కిలోల మ్యురేట్ అప్ పోటాష్ వేసుకోవాలని మరియు 45,75 రోజులకు మెగ్నీషియం సల్ఫేట్‌ను 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి బాగా తడిచే విధంగా పిచికారి చేసుకొవాలని వారు సూచించారు.60.90 రోజులకు బోరాక్స్‌ను 1.5 గ్రాములు లీటర్ నీటిని కలిపి పిచికారీ చేయాలని సూచించారు.పంట ఆశాజనకంగా లే పోవడానికి ప్రస్తుత వర్షాభావ పరిస్థుతులు మరియు గాలిలో తేమ శాదం తక్కువగా ఉండడం కూడా ఒక కారణమని సూచించారు.చౌడు నేలల్లో పంటలు సాగు చేయడానికి ముందు రైతులు పశువుల ఎరువుతో పాటు పచ్చిరొట్టె ఎరువులు తప్పనిసరిగా వేసుకుని సరైన ఎరువుల యాజమాన్యం పాటించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నివేదిత,ఎఈఓ అంజాద్,విహెచ్ఏ గోవర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి- ఎంపీపీ ఈరన్న



రికార్డులను పంపిణి దృశ్యం

**అమరాపురం,జూలై 18,ప్రభాతవార్త:**

జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈరన్న,జడ్పి టిసి స్వారక్క నరసిం హమూర్తిలు పేర్కోన్నా రు.మండల పరిధిలోని ఉదుగూరు సచివాలయం -2 వద్ద జగనన్న సురక్ష పథకంపై గ్రామ సభను ఎంపిడిఓ మునిస్వామి,తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా ఎంపీపీ,ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 98 శాతం హామీలను నెరవేర్చిన నాయకునిగా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వారు పేర్కోన్నారు.అదేవిధంగా ప్రతి నిరుపేదలకు లబ్ది చూకూర్చాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనం తరం అధికారుల సమక్షంలో మంజూరైన రికార్డులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం నందు వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,గ్రామ కార్యదర్శి నరేష్ బాబు,సచివాలయ కన్వీనర్లు రాజప్ప,ఆటో తిప్పయ్య,శేషికుమార్, ఎంపిటిసి పుష్పావతి,గ్రేడ్-5 కార్యదర్శి మహేష్ బాబు,వెల్పర్ అసిస్టెంట్ సురేష్ కుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరసింహమూర్తి, హనుమంతరాయ, స్థానిక నాయకులు శంకర్,ఉదుగూరు శివ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ చర్యలు శూన్యం..!

**- ఖరీఫ్ సాధారణ సాగు 9.18 లక్షల ఎకరాలకు సాగైంది 50,699 ఎకరాలే - అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత దూషణలకే సమయం వెచ్చిస్తున్నారు - నెలాఖరు నుంచి పాదయాత్రలు, ఆగస్టు 15 తరువాత కలెక్టరేట్‌వద్ద ఆందోళనలు - విలేఖరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్**

**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల్లో కనిష్ట వర్షపాతం నమోదై మరీము ఖ్యంగా అనంత పురం జిల్లాలోని 18 మండలాల్లో పరిస్థితి దయనీయంగా ఉండగా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొని రైతాంగంలో భరోసా నింపి ఆదుకోవడానికి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో సాధారణ సాగు విస్తీర్ణం 9.18 లక్షల ఎకరాలుకాగా అధికారుల లెక్కల ప్రకారం ఇప్పటివరకు కేవలం 50,699 ఎకరాలు మాత్రమే సాగైందన్నారు. జూలై 25 తరువాత పంటలు పెట్టిన రైతులకు నష్టాలు తప్ప లాభాలు ఉండవన్నారు. అయితే అధికారులు మాత్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తూ చేతులు దులుపుకొంటున్నారుతప్ప గత ప్రభుత్వాల తరహాలో ఆకాశం మేఘావృతమైన పరిస్థితుల్లో కృత్రిమ వర్షాలు కురిపించేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. కర్నాటకలోని తుంగభద్ర జలాశయంలో గత 17 సంవత్సరాల్లో నీటి మట్టం కనిష్టంగా 3 టీఎంసీలకు చేరుకోవడం ఆదే ప్రధమమని టీబీ డ్యాంలో నీళ్లులేవు కాబట్టి శ్రీశైలంకు కూడా నీరులేక హంద్రీనీవా నీరు కూడా రావడం కష్టమౌతుందన్నారు. ప్రభుత్వం కొద్దిగా ముందు చూపుతో వ్యవహరించి గత 2 సంవత్సరాల్లో వృధాగా సముద్రంలో కలిసిన 350 టీఎంసీల నీళ్లను జిల్లాలోని పేరూరు, బైరవానితిప్ప, పీఏబీఆర్, ఎంపీఆర్ రిజర్వాయర్లలో కనీసం 50 టీఎంసీలు నిల్వ చేసివుంటే ఇలాంటి వర్షాభావ పరిస్థితుల్లో ఎంతో ప్రయోజనకరంగా ఉండేదన్నారు. క్షామ పరిస్థితులకు ప్రకృతే కారణమని చెప్పి పాలకులు చేతులు దులుపుకొంటున్నారని విమర్శించారు. ఉరవకొండ ప్రాంతంలో రైతులు మిరప సాగుకు ఎకరానికి 30 నుంచి 40వేల రూపాయలు పెట్టి మిరప నారు వేసుకున్నారని ఇటు హెచ్ఎల్‌సీ, అటు హంద్రీనీవా నీళ్ల వచ్చే పరిస్థితులు లేవుకాబట్టి వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోందన్నారు. ఇక్కడి అధికార పార్టీకు చెందిన చెందిన నాయకులు రైతుల గూర్చి ఆలోచించమంటే వ్యక్తిగత దూషణలు, అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలపై ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడంతోనే నిమగ్నమయ్యారని ఎద్దేవా చేశారు. ఇటీవలి కాలంలో రైతుల ఆత్మహత్యలు మళ్లీ పెరుగుతున్నాయని సీయం బటన్లు ఎన్ని నొక్కినా రైతుల్లో విశ్వాసం నింపకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇటీవల విడుదల చేసిన పంటనష్ట పరిహారంలో అనేక అవకతవకలు, అక్రమాలు జరిగినట్లు స్పష్టమైతోందని వేరుశెనగ పంటకు ఎకరాకు 115 రూపాయలు పరిహారం రావడం ఆశ్చర్యం కలిగించే విషయమని, పంటనష్టం నష్టపోయిన రైతులకు కాకుండా రాయకీయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వం ఎకరాకు 35వేల రూపాయల వంతున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెలాఖరు నుండి నియోజకవర్గస్థాయిలో పాదయాత్రలు, ఆగస్టు 15 తరువాత కలెక్టరేట్‌వద్ద ఆందోళనలు చేపడుతామని వి.రాంభూపాల్ ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి, నాయకులు జి.శీనప్ప, కె.సిద్దప్ప, రామాంజినేయులు నాయక్, వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వేలాల ద్వారా ఆలయానికి 18.66 లక్షలు పెరిగిన ఆదాయం..!

**- సరైన పాట రాకపోవడంతో కొబ్బరి చిప్పల సేకరణ వేలం వాయిదా**


వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో మంగళవారం జరిగిన బహిరంగ వేలాల ద్వారా ఆలయానికి 18,66,000 రూపాయలు ఆదాయం పెరిగింది. సరైన పాట రాకపోవడంతో కొబ్బరి చిప్పల సేకరణ హక్కు వేలంను వాయిదావేశారు. ఉదయంనుండి ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంపునూరు సుబ్రమణ్యేశ్వరస్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.అక్కిరెడ్డి పర్యవేక్షణలో సాయంత్రం వరకు వేలాలు కొనసాగాయి. తలనీలాలు సేకరించుకొను హక్కు వేలంను అనంతపురానికిచెందిన యం.పుల్లయ్య 52,05,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈవేలం గత ఏడాది 30,07,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాది కంటే ఈ ఏడాది 14,98,000 రూపాయలు ఆదాయం పెరిగింది. టెంకాయలు అమ్ముకొను హక్కు వేలంను అనంతపురానికే చెందిన యం.పుల్లయ్య 23,30,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈవేలం గత ఏడాది 20,40,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాది కంటే ఈ ఏడాది 2,90,000 రూపాయలు ఆదాయం పెరిగింది. పాత్రసామానులు బాడుగకు ఇచ్చే హక్కు వేలాన్ని మోపిడికు చెందిన బి.అంజినేయులు దక్కించుకున్నారు. ఈవేలం గత ఏడాది 4,62,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాది కంటే 78,000 రూపాయలు ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి ఎద్దు మృతి


విద్యుధాఘాతంతో మృతిచెందిన ఎద్దు

**బత్తలపల్లి, జులై 18 ప్రభాతవార్త**

వరినాట్లు వేసేందుకు పొలాన్ని సిద్ధం చేస్తుండగా విద్యుధాఘాతానికి గురై ఎద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని పోట్లమర్రి గ్రామంలో చోటుచేసుకంది. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గంగుమాలమ్మ అనే మహిళా రైతు తన పొలంలో వరినాట్లు వేసేందుకు అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు ఎద్దులను బాడుగకు పిలిపించింది. ఎద్దులతో పొలంలో పాకమాను తోలుతుండగా ఒక ఎద్దు వున్నఫలంగా కిందపడిపోయింది. ఇది గమనించిన రామాంజనేయులు మరో ఎద్దుకు వున్న తాడును తప్పించి, తాను కూడా గట్టుపైకి వచ్చాడు. పొలం సమీపంలోని అర్త్‌వేరు వల్ల విద్యుత్ ప్రవహించి ఎద్దు మృతిచెందిందన్నారు. వెంటనే రైతు గంగుమాలమ్మ కుమారుడు పోతలయ్య విద్యుత్ అధికారులకు సమాచారమందించగా వారు సరఫరాను నిలిపివేశారు. వ్యవసాయ పనుల కోసమే రూ. 1.30లక్షలు వెచ్చించి ఎద్దులను కొనుగోలు చేసినట్లు బాధిత రైతు వాపోయాడు. విషయాన్ని బత్తలపల్లి పశువైద్యాధికారికి తెలియజేయగా ఏడి శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో ఏఈ శివయ్య అక్కడికి చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేధికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఏఈ తెలిపారు. తనను ప్రభుత్వమే ఆధుకోవాలని బాధిత రైతు రామాంజనేయులు అధికారులను కోరారు.

## దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం..!

**- జగనన్న సురక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**- సచివాలయం-3 పరిధిలో 260 మందికి 11 రకాల సర్టిఫికేట్ల పంపిణీ**


సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు

**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపి అర్హతున్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలోగల సచివాలయం-3 పరిధిలో మంగళవారం ఉదయం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపుకు ఆయన ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీడీఓ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగ జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో 260 మంది లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. సభలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని నేడు ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి, వీఆర్ఓ ఉలిగన్న, వక్ఫ్ బోర్డు జిల్లా సభ్యుడు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, ఎంపీటీసీలు జి.వన్నూరుసాబ్, టి.వెంకటేశులు, వార్డు సభ్యులు వేల్పుల వాసుదేవుడు, కణేకల్లు షహనాజ్, బోయ పద్మావతి, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, వైసీపీ సీనియర్ నాయకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## 380 రేషన్‌కార్డులకు తహాశీల్దారు పచ్చ జెండా

**అగళి, జులై 18 ప్రభాతవార్త :** మండలంలో దీర్ఘకాలికంగా సమస్యలు ఎదుర్కొంటున్న కార్డు దారుల సమస్యలను తహాశీల్దారు జమానుల్లా ఖాన్ పరిష్కరించి కొత్త రేషన్‌కార్డులతోపాటు రేషన్‌కార్డులో పేర్ల త ఒలగింపు, రేషన్‌కార్డులో పేర్లు చేర్పించడం లాంటివి 380 కార్డు దారులకు చేయడం హర్షదాయకమని మండల ప్రజలు అంటున్నారు. తహాశీల్దారు జమానుల్లా ఖాన్ పదవీబాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజల సమస్యలను ఎక్కడికక్కడ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. రాబోవు రోజుల్లో కూడా అర్హత ఉండి సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఇలాంటి పేరును తీసుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు.

## ప్రారంభమైన మొహర్రం ఉత్సవాలు


పీర్ల చావిడి ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండం(ఫైల్‌ఫోటు)

**బత్తలపల్లి, జులై 18 ప్రభాతవార్త :** మండలంలో మత సామరస్యానికి ప్రతీక అయిన మొహరం ఉత్సవాలు మంగళవారం రాత్రి నుండి ప్రారంభమయ్యాయి. గూగూడు కుళ్లాయిస్వామి ఉత్సవాల తర్వాత బత్తలపల్లి కాశింస్వామి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించేందుకు గ్రామపెద్దలు, ముజావర్లు సిద్ధం చేశారు. గతంలో మాదిరిగానే అత్యంత వైభవంగా పీర్ల ఉత్సవం నిర్వహించనున్నారు. బత్తలపల్లి కూడలిలో చివరిరోజున కాశింస్వాములతో బేటీ తీసుకునేందుకు సమీప గ్రామాల పీర్లు మండలకేంద్రానికి తరలివచ్చే సమయంలో వేలాధిగా జనం కూడలి కిక్కిరిసిపోయేటట్లు గుమికూడడం జరుగుతోంది. ఇందులో పోలీసులు సైతం ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా ప్రజలు జరుపుకోవాలని తహశీల్దార్ యుగేశ్వరీదేవి సూచించారు. మండలంలో పదిరోజుల పాటు మొహరం వేడుకలు నిర్వహించనున్నారు. మంగళవారం పీర్ల స్వాములను భద్రపరచిన పెట్టెలో నుండి బయటకు తీసి భక్తుల దర్శనార్ధం కర్రల సాయంతో నిలబెట్టిన అనంతరం గుండంలోని మట్టని తొలగించి వేడుకలకు అంకురార్పణ గావించారు. మొహరం వేడుకలను మండలంలోని పలు గ్రామాలలో మతాలకతీతంగా జరుపుకోనున్నారు. మొహరం సందర్భంగా పీర్లచావిడిలను అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## దాడికేసులో నిందితుడు అరెస్టు

**బత్తలపల్లి, జులై 18 ప్రభాతవార్త :** ఇంటి రస్తా విషయంలో మండలంలోని పోట్లమర్రి గ్రామంలో భార్య, భర్తలపై దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత రెండునెలలుగా రస్తా విషయంలో ఓబిళేషు ఆదినారాయణరెడ్డిల మధ్య గ్రామంలో ఘర్షణ చోటు చేసుకుంటోందన్నారు. ఇంటికి రస్తా కోసం సర్వే చేస్తుండగా ఓబిళేషు అడ్డుకోగా, ఆదినారాయణరెడ్డి కుమారుడు, కోడలు అడ్డురాగా వారిపై ఓబిళేషు దాడిచేశాడన్నారు. ఈ కేసులో నిందితుడిని గొట్లూరు వద్ద అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామ్నారు.

## రోడ్డు సమస్యను పరిస్కరించిన తహాశీల్దారు


రైతులతో రోడ్డు విషయమై చర్చిస్తున్న తహాశీల్దారు

**అగళి, జులై 18 ప్రభాతవార్త :** వార్తలో రెండు రోజులపాటు మాకు రోడ్డు కావాలి అనే శీర్షికన వెలువడిన కథనానికి తహాశీల్దారు జమానుల్లాఖాన్ స్పందించారు. రోడ్డును ఫీల్డ్‌లో పరిశీలించి గ్రామస్తుల సమక్షంలో రోడ్డు వివాదాన్ని పరిష్కరించారు. గత 50 సంవత్సరాలుగా అగళి శనిమహాత్మగుడి, సీతారామాంజినేయస్వామి, ఆంజినేయ స్వామి, తోడదఅప్ప, విఘ్నేశ్వర అయ్యప్ప సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నవగ్రహా, సూర్యదేవాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాలకు నడకమార్గం గత 50 ఏళ్లగా ప్లాన్‌మార్క్‌లో ఉంది. సదరు రోడ్డు నిర్మాణానికి ఉన్న సమస్యలను రైతులతో చర్చించి పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈరోడ్డు పరిష్కారసమయంలో తహాశీల్దారు జమానుల్లా ఖాన్‌తో పాటు ఆర్ఐ గుర్రన్న, విఆర్ఓ దొడ్డయ్య, సర్వేయర్‌లు కార్తిక్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు ఉన్నారు. దేవాలయానికి వెళ్లడానికి భక్తులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డునిర్మాణానికి సహకరించాలని తహాశీల్దారురైతు శ్రీనివాసును కోరగా అందుకు శ్రీనివాస్ సమ్మతించి కాలువ పక్క నుంచి 5 అడుగులను రోడ్డునిర్మాణానికి తమపొలంలో వదులుతున్నట్లు అందులోరోడ్డు నిర్మించుకోవాలని తహాశీల్దారు సమక్షంలో హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైంది. దేవాలయానికి వెళ్లడానికి భక్తులకు రోడ్డునిర్మాణానికి అవకాశం కల్పించినందుకు ఈ సమస్యను పరిష్కరించినందుకు తహాశీల్దారుతోపాటు రెవెన్యూ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీమా మిగతా పంటలకెక్కడ భీమా

**అగళి, జులై 18 ప్రభాతవార్త :** 2022 సంవత్సరంలో పంట నష్టపోయిన రైతులకు భీమాను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. రాగి, మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు మాత్రం భీమా విడుదల చేసిందని, వేరుశనగ, జొన్న, మిరప, పత్తి లాంటి పంటలను సాగు చేసి నష్టపోయిన రైతుల పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. కేవలం 1, 2 పంటలకు భీమా ఇచ్చి చేతులు దులుపుకోవడం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. తాము నష్టపోయిన పంటలకు సైతం సత్వరమే ప్రత్యేక చొరవ తీసుకుని భీమాను విడుదల చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగల పూడి అనితపై అసత్య ప్రాచారం నీచం

**- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ**


మాట్లాడుతున్న సవిత

**పెనుకొండ, జులై 18 ప్రభాతవార్త :** తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై అసత్య ప్రచారాలు నీచమైన చర్యని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో సవితమ్మ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం తప్పులను ఎప్పటికప్పుడు అంటగడుతున్న వంగల పూడి అనిత అసభ్య కరంగా మీడియాతో పోస్టులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్న వైసీపీ పేటియం బ్యాచ్‌కి మహిళల చేతుల్లో దెబ్బలు తినడం కాయమని ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు మహిళలను కించపరుస్తూ పెట్టే పోస్టులపై పోలీసుల స్పందించారా..? అని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబాబు అసత్య ప్రచారాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయం దిగజారుడి తనానికి నిదర్శన విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మాజీ సర్పంచు రంగప్ప, అడదాకులపల్లి మాజీ సర్పంచి ప్రసాద్, వెలగమేకలపల్లి మాజీ ఎంపిటిసి నరసింహులు, త్రివేంద్ర నాయుడు, బాలాజీనాయక్, మద్దిలేటి, రమేష్, హేమంత్ పాల్గొన్నారు.

## సురక్ష ప్రజలకు రక్ష


సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ పాల్గొన్న దృశ్యం

**అగళి, జులై 18 ప్రభాతవార్త :** హెచ్‌డి హళ్లి పంచాయితీలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. జగనన్న సురక్ష ప్రజలకు రక్ష అని ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఎంపిడిఓ నరేంద్రకుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రజల ముందుకు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. కొత్త రేషన్‌కార్డులు, రషన్‌కార్డులో పేర్లు నమోదు, తొలగించుట, క ఆ్యస్ట్ ఇన్‌కం సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్లను ఇలా 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా అందజేస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామచంద్రప్ప, కార్యదర్శి ఫణికుమార్, ఏఓ శ్రీనివాసరావు, అన్నిశాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుమణి గ్రామ పంచాయితీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక


తిరుమణి గ్రామ పంచాయితీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ, జులై 18 ప్రభాతవార్త :** తాలూకాలోని నాగలమడక హోబిళి తిరుమణి గ్రామపంచాయితీ అధ్యక్ష, ఉపాధ్యక్ష రెండో విడతకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా కె.లోకేష్‌చౌదరి, ఉపాధ్యక్షులుగా మల్లిని చందనలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్ష స్థానం జనరల్ కేటగిరికి ఉపాధ్యక్ష స్థానం జనరల్ మహిళలకు రిజర్వ్ కావడంతో అధ్యక్ష స్థానానికి లోకేష్‌చౌదరి, ఉపాధ్యక్ష స్థానానికి మల్లిని చందనలు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి హనుమంతప్ప తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఇద్దరు విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ మెంబర్లు సహకారంతో గ్రామ పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామ పంచాయితీ పరిధిలోని అన్ని గ్రామాలలోనూ మూలభూత సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నూతనంగా గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్ప లమార్గదర్శకత్వంలో పంచాయితీ మెంబర్ల సహకారంతో అభివృద్ధికి కృషిచేస్తామని ఆదర్శగ్రామపంచాయితీగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈసందర్భంగా గ్రామపంచాయితీ మెంబర్లు రాజప్ప, కోనప్ప, గుర్రప్ప,మల్లమ్మ,ప్రభావతి, మంజులమ్మ కాంగ్రెస్‌పార్టీనాయకులు అన్నదాన పురజయరాం, మురళీ,రాయచెర్లు, మారుతి,అశోక్, నాగరాజు, శరత్‌బాబు, చలపతి, శ్రీనివాస్,నల్లానిసురేంద్ర, సూపర్ మార్కెట్ వెంకటేష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా తాలూకాలోని 11 పంచాయితీలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు ఎన్నికలుజరిగాయి. వదనకల్లు గ్రామపంచాయితీ అధ్యక్షునిగా శ్రీరామప్ప, ఉపాధ్యక్షులుగాజయమ్మ, బ్యాడనూరుఅధ్యక్షులుగా ముత్యాలమ్మ, మంగళవాడఅధ్యక్షులుగాసోరన్న, ఉపాధ్యక్షులుగా అంజలి, మరదాసనహళ్లి అధ్యక్షులుగా లలితమ్మ, ఉపాధ్యక్షులుగా శివలింగమ్మ, బికె.హళ్లి అధ్యక్షులుగా అలి వేలమ్మ, ఉపాధ్యక్షులుగా శేషప్ప, రాజవంతి అధ్యక్షులుగా రాజప్ప, ఉపాధ్య క్షులుగా బిఆర్.రాధమ్మ, గుజ్జనుడు అధ్యక్షులుగా ఉష, జికె ఉపాధ్యక్షులుగా ఆదెమ్మ,నలగానహళ్లిఅధ్యక్షులుగా వెకంటేష , ఉపాధ్యక్షులుగా దుర్గమ్మ, దొమ్మిమర్రి అధ్యక్షులుగా గంగమ్మలు ఎన్నికయ్యారు.

## కేంద్ర ప్రభుత్వ చొరవతోనే జాతీయ రహదారి నిర్మాణం-చంద్రశేఖర్


కరపత్రాలను ఇంటింటికి ఇస్తున్న బిజెపి నాయకులు

**మడకశిర జులై 18 ప్రభాతవార్త;** గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణం మానుంచే జరిగాయని గొప్పలు చెప్పుకొంటున్నాయని అది నిజం కాదని కేంద్ర ప్రభుత్వం చొరవతోనే జాతీయ రహదారి నిర్మాణం సాధ్యమైందని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ రాష్ట్ర మార్కెట్ యార్డు రైతు భరోసా కేంద్రాల కన్వీనర్ ఎస్.చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన ఆధ్వర్యంలో బూత్ ఇంఛార్జ్ చిదానందనాయుడు మరియు బిజెపి నాయకులతో కలసి నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల పాలనపై కరపత్రాలను ప్రతిఇంటికి చేర్చేకార్యక్రమాన్ని చేపట్టి ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నరేంద్రమోడీ కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా కరోనావ్యాక్సిన్ అందించి ఇప్పటివరకు ప్రతి వ్యక్తికి ఆహార భద్రత కల్పిస్తూ 5కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారన్నారు.రాష్ట్రానికి ఇప్పటివరకు 20లక్షల ఇళ్లను కేటాయిస్తే 10శాతంఇళ్లుకూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం అనిఅన్నారు.ప్రతిఇంటికి రూపాయలు 180000 సబ్సిడిస్తూ ఇండ్లనిర్మాణంచేపట్టాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజలసొమ్మును పందికొక్కుల్లా పంచుకొనితింటూ గృహపట్టాలపేరుతో నివాసానికి ఆమోదయోగ్యంకానీ భూములను పట్టాలరూపంలో ఇస్తూ లక్షలరూపాయలను కాజేస్తున్నారని తెలిపారు. కొడికొండ చెక్‌పోస్టు నుండి శిరా వరకువేస్తున్న జాతీయరహదారిని గతప్రభుత్వం తమదని ప్రస్తుతప్రభుత్వం తమదని ప్రెస్‌మీట్‌లుపెట్టి గొప్పలు చెప్పుకొంటున్నాయని, కనీసం ఈ రోడ్డు నిర్మాణానికి ఒక్క పైసా అయినా ఖర్చు పెట్టారా అని ప్రశ్నించారు.నిజంగా ఈపథకాలు మీవని చెపుతున్నారు మీరు ఎక్కడికి పిలిచినావచ్చి మోడీ కేటాయించిన నిధుల గురించి సమాధానం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్టణ నాయకులు కె.ఆర్.వి.గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చిదానందనాయుడు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు మెళవాయి నారాయణప్ప, నాగరాజు, సీనియర్ నాయకులు రంగారెడ్డి, మహిళా నాయకురాలు రత్నమ్మ, కవిత పాల్గొన్నారు.

## వైభవంగా చౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు

**- జ్యోతి సేవా సమితి పూజారి శంకర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**



చౌడేశ్వరి అమ్మవారి మూల విరాట్,జ్యోతి సేవా సమితి అధ్యక్షులు పూజారి శంకర్ ఆధ్వర్యంలో హోమాలు

**సోమందేపల్లి, జులై 18 ప్రభాతవార్త :** తొగత వీర క్షత్రియుల ఆరాధ్య దైవం సమస్త మానవాలికి కొంగుబంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు జ్యోతి సేవా సమితి అధ్యక్షులు పూజారి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పురాతన చౌడేశ్వరి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు హోమాలు, జపతపాలు, కలిశస్థాపనతోపాటు ప్రత్యేక హోమాలు నిర్వహించి అమ్మవారిని జ్యోతి సంఘం సభ్యులు వేయినోళ్ల కీర్తించారు. ఈ సందర్భంగా పురాతన చౌడేశ్వరి దేవాలయం రకరకాల విద్యుత్ దీపాల కాంతులతో అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి డిసి అశోక్ ప్రత్యేక గజమాలతో అమ్మవారిని సత్కరించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి యాగాన్ని జ్యోతి సేవా సమితి సభ్యులు అకుంఠిత దీక్షతో అమ్మవారి స్తోత్రాలను పలుకుతూ కీర్తిస్తూ వేలాది మంది భక్త జనసంద్రోహం మధ్య తమ భక్తి ప్రబదలను చాటుకున్నారు. ఈసందర్భంగా ఆషాఢ అమావాస్యను పురస్కరించుకుని వేలాది మంది భక్తులు చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జ్యోతి సేవా సమితి సభ్యులు పూజారి శంకర్ ఆధ్వర్యంలో వేలాది మందికి తీర్థప్రసాదాలతోపాటు అన్నదానాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి నీరుగంటి గంగమ్మ వెంకటరత్నం, జడ్పిటిసి డిసి అశోక్, మాజీ సర్పంచు డిసి ఈశ్వరయ్య, డిసి నారాయణస్వామి, డిసి కిరణ్, డిసి మారుతిలతోపాటు వేలాది మంది భక్తులు మహిళలు, పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో లబ్ధిదారులకు సర్టిఫికెట్ల అందజేత


సర్టిఫికెట్లను అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం మేరకు అవసరమైన లబ్దిదారులకు సర్టిఫికెట్లను కాలయాపన లేకుండా అందచేస్తామని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్‌పర్సన్లు వరలక్ష్మి, పద్మల తారెడ్డిలు పేర్కొన్నారు. గుత్తి పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలో 10,11 వార్డుల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 258 మంది కులధృవీకరణ, 234 మందికి ఆదాయ ధృవీకరణపత్రాలను అందచేశారు. దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి సర్వే చేయించి సర్టిఫికెట్లు అందచేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఫారూక్, బూసా రూపావతిరెడ్డి, వాల్మీకి శివరాం, నోడల్ అధికారి రాజగోపాల్, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, మేనేజర్ మురళీధర్, చంద్ర, ఇమాంహుసేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికె ఆదినారాయణరెడ్డి వర్ధంతి వేడుకలు


వికెకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 18 ప్రభాతవార్త :** పట్టణంలో మంగళవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టునేత, గుత్తి మాజీ ఎమ్మెల్యే వికె ఆదినారాయణరెడ్డి 26వ వర్ధంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదల పక్షాన నిలబడి భూపోరాటం చేసిన నాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామదాసు, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నాయకులు మధుసూదన్‌రావు, రమేష్, రాజా, షఫి, డేనియల్, మాబు, నరసింహ, వెంకటేష్, వెంకటరాముడు, అశోక్, రామకృష్ణ, రజాక్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## గేట్స్‌లో ఉచిత నేత్రవైద్యశిబిరం


గేట్స్ డైరెక్టర్ శ్రీవాణి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 18 ప్రభాతవార్త :** గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 21న ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ శ్రీవాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ సక్షం స్వచ్ఛంధ సంస్థ సహకారంతో వైద్యశిబిరాని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె పేర్నొన్నారు.

## ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి వెంటనే రాజీనామా చేయాలి

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్**


మంజునాథ్

**గుడిబండ, జులై 18 ప్రభాతవార్త :** మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి వెంటనే రాజీమానా చేయాలని తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల రొళ్ల మండల ఎంపిపి కవిత విజయరంగేగౌడ్ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై స్థానిక ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామిపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. దానిపై ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామిపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. దానిపై ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి సొంత పార్టీ ఎంపిపి కవిత భర్త విజయరంగేగౌడ్ మీద ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు కేసులు బనాయించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పలమనేరు తిప్పేస్వామిని ఒక్కటే అడుతున్నా మీరు ఇప్పటి వరకు తెలుగుదేశం కార్యకర్తల మీదే తప్పుడు కేసులు బనాయించారని అందులో నాపై కూడా కేసు కట్టించినటువంటి విషయము వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ పోస్టులు అమ్ముకున్నది అనే మాట నిజం కాదా.. పేద విద్యార్థులు సీటు కొరకు వస్తే వారితో డబ్బులు తీసుకున్నావ్ అనే మాట వాస్తవం కాదా.. ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు ప్రభుత్వం సిమెంట్ సరఫరా చేస్తే పక్క ప్రణాళిక ప్రకారం వాటిని అమ్ముకోవడం ఎంత వరకూ సమంజసమని ఎమ్మెల్యేగా కొనసాగటానికి నీకు అర్హత లేదని వెంటనే రాజీనామా చేయాలని తెలిపారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి



సమస్యలను విన్నవిస్తున్న సిపిఐ నాయకులు

**పుట్లూరు, జూలై 18 ప్రభాతవార్త**

మండలంలోని అరకటవేముల, ఏ.కొండాపురం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ నాయకులు మంగళవారం డీఎల్‌డీఓ ఓబుళమ్మ దృష్టికి తీసుకెళ్లారు. అరకటవేముల గ్రామంలో ఇఒఆర్‌డి ఆనంద్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై డీఎల్‌డీఓ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ గ్రామాల్లో మురుగుకాలువలు లేకపోవడంతో పాటు వున్న కాలువలు పూడిపోయాయన్నారు. వర్షాకాలం కావడంతో ఈ కాలువల సమస్య పరిష్కరించాలన్నారు. అలాగే ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా భూములు కొనిచ్చిన పత్రాలు ఎస్‌సి కార్పోరేషన్‌లోనే వుండి పోయాయని కావునా 61 మంది దళిత రైతులకు ఈ పత్రాలను ఇప్పించా లన్నారు. ఏ.కొండాపుర ం గ్రామంలో స్మశానవాటికకు స్థలం కేటాయించాలన్నారు. పొలాల వద్దకు వెళ్లే రస్తా ఆక్రమణకు గురయ్యాయని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ రస్తా సమస్యలను పరిష్కరించాలని అలాగే ఉపాధి హామి పనుల ద్వారా రస్తాకు ఇరువైపులా వున్న కంపచెట్లు తొలగించాలని ఆయన కోరారు.

## రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష

**యాడికి, జూలై 18 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

మండలంలోని రాయలచెరువు, వేములపాడు గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాయలచెరువు గ్రామంలో తహశీల్దార్ అలెగ్జాండర్ అధ్యర్యంలో, వేములపాడులో ఎంపిడిఓ లక్ష్మినారాయణ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం గురించి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అర్హులై వుండి ప్రభుత్వ పథకాలు లబ్ది పొందని వారు సైతం ఈ జగనన్న సురక్ష ద్వారా లబ్ది చేకూరుతుందని ఆయా ధృవీకరణపత్రాలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచులు తలారి అరుణ, ఓంకారమ్మ, వైస్ ఎంపిపి హసీనాబేగం, రషీదు, మహేంద్ర, మధు, ఉపసర్పంచు ప్రవీణ్, హనుమంతురెడ్డి, నారాయణరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి అరుణ్, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**నంబులపూలకుంట, జూలై 18, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ

మండలంలోని వివిధ గ్రామాలలో ప్రస్తుతం సాగు చేస్తున్న వేరుశనగ,కంది, వరి మొదలగు పంటపొలాలను కదిరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెగులు విభాగం ప్రధాన శాస్త్రవేత్తడాక్టర్ కె. వేమన, కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఈ.చంద్రాయుడు, వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించడం జరిగింది. అదేవిధంగా నీటి ఆధారం క్రింద సాగుచేసిన వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు,శనగపచ్చపురుగు, వేరుపురుగు, ఆకుపచ్చ దోమ మరియు తెగుళ్ళు, వేరుకుళ్లు తెగులు, ఆకుమచ్చతెగులు ఆశించి ఉన్నవని, వర్షాధారం సాగుచేసిన వేరుశనగలో వేరుపురుగు, వేరుకుళ్లు గమనించడం జరిగిందన్నారు. వీటికి నివారణలో భాగంగా ఈ ఛీద పీడల నివారణకు ఎకరాకు ఇమామెక్టిమ్ బెంజోయేట్ 80గ్రాములు, హెక్సాకోనజోల్ 400మిల్లీ లీటర్ల చొప్పున పిచికారీ చేసుకొని చీడపీడలను నివారించుకోవాలని తెలియజేశారు. బెట్టకు గురైన వేరుశనఘలో 19:19:19, 20గ్రా/ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. పొలంలో కలుపు మొక్కలు వయ్యారిభామ, గడ్డిచామంతి, గురుగులాంటి వేడల్పాటి ఆకు కలుపు మొక్కలుపూర్తిగా పీకివేయాలి. ఈ కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఖరీఫ్‌లో ప్రతి గ్రామంలో కనీసం 25 ఎకరాలు రాగి పంట సాగుచేయించాలని, అలాగే ఈ-పంటలో పంట నమోదు చేయించుకొని, మద్దతు ధరలకు ఆర్‌బికే పరిధిలోనే పంట కొనుగలో ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష



లబ్దిదారులకు ధృవీకరణపత్రాలు అందజేస్తున్న సర్పంచ్ పంచరత్నమ్మ

**నల్లచెరువు, జూలై 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సచివాలయం-2 నందు మంగళవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ అధికారులే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మీ వద్దకి వచ్చి పరిష్కరించి సమస్యలకు సంబంధించిన వివరాలను వాలం టీర్‌లు, గృహ సారధులు ఇచ్చిన రోజులు వ్యవధిలోనే సమస్యలు అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1449 మంది లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఏఓ భారతి మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డుకు కావల్సిన అర్హతలు యజమాని అంగీకరిస్తూ అంగీకార పత్రం ఇవ్వాలి. సిఆర్‌సి కార్డు పొందడానికి రైతులు వీఆర్‌ఓ మరియు వ్యవసాయ శాఖ వారిని సంప్రదించాలని ఎస్సి, ఎస్టి,బీసి కౌలురైతులురైతు భరోసా పొందడానికి అర్హులు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శకుంతల, వైస్ ఎంపిపి నారాయణస్వామి, మాజీ ఆలయ కమిటీ ఛైర్మెన్ ఆనంద్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీ, రఫీ, జేఏసి కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## బోగాలకట్ట గ్రామంలో రైతు ఆత్మహత్య



మృతి చెందిన రాధాకృష్ణారెడ్డి

**యాడికి, జూలై 18 ప్రభాతవార్త**

మండలంలోని బోగాలకట్ట గ్రామానికి చెందిన రైతు రాధాకృష్ణారెడ్డి మంగళవారం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అందచేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి వుంది.

## ఎనిమిది వాహనాలు సీజ్,

**ఓబుళదేవరచెరువు, జూలై 18, ప్రభాతవార్త**

విత్ఔట్ పర్మిషన్, పర్మిట్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని పలు వాహనాలను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ సీజ్ చేశారు. మంగళవారం మండలంలోని పలు చోట్ల వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమతులు, పర్మిట్లు, లైసెన్స్‌లు లేని ఎనిమిది వాహనాలను సీజ్ చేసి రూ 60 వేలు అపరాధరుసుం విధించినట్లు ఎంవిఐ తెలిపారు.

## వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికి లబ్ది



పథకాల గురించి వివరిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, జూలై 18 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికి లబ్ది చేకూరుతోందని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీ సచివాలయం-2 పరిధిలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాలనీలో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలను అందచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల తోడ్పాటునందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో వికె ఆదినారాయణరెడ్డి వర్ధంతి



వికె ఆదినారాయణరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జూలై 18 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు వ్యవస్థాపకుల్లో ఒకరైన వికె ఆదినారాయణ రెడ్డి 26వ వర్ధంతి వేడుకలను మండలంలోని చింతకుంట గ్రామంలో మంగళవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ ఆదినారాయణరెడ్డి విద్యార్థి నాయకునిగా, కార్మిక నేతగా ప్రజాప్రతినిధిగా రైతు బాంధవుడిగా, విద్యార్థి యువజన సంఘాల మార్గదర్శిగా విభిన్న ప్రతిభావంతునిగా కమ్యూనిస్టు ఉద్యమానికి సేవలు అందించిన ధన్యజీవి వికె ఆదినారాయణరెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు సి.పెద్దిరాజు, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రమేష్, డి.పెద్దన్న, చేతివృత్తిదారుల సమైక్య మండల అధ్యక్షులు సి.ఓబులపతి, దావీద్, ఆదెన్నయాదవ్, సూరి, కృష్ణయ్య, నాగేష్, బాలాంజనేయ, నారాయణ, రామాంజి, నల్లప్ప, రాజు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**పెద్దపప్పూరు, జూలై 18 ప్రభాతవార్త**



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఖాజాహుసేన్

మండలంలో మొహరం వేడుకలు నిర్వహించుకోవాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా వుండాలని ఎస్ఐ ఖాజా హుసేన్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళ వారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పీర్లు ఏర్పాటు చేయాలంటే అనుమతి తీసుకోవాలన్నారు. మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాల్లో మొహరం వేడుకలకు అనుమతి ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా మొహరం వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుకరీచ్‌ను అడ్డుకున్న రైతులు

**యల్లనూరు, జూలై 18 ప్రభాతవార్త**

ఇసుకరీచ్ వద్ద అడ్డుకుంటున్న రైతులు



మండలంలోని చింత కాయమంద గ్రామంలోని చిత్రావతి నది వద్ద వున్న ఇసుక రీచ్‌ను మంగళవారం రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యధేచ్ఛగా ఇసుక తీస్తే తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆరోపించారు. ఇసుక తీయడానికి లక్షుంపల్లి వద్ద అనుమతులు ఇస్తే ఇక్కడ ఎలా తీస్తారంటూ ఇసుకను ఇష్టానుసారంగా తరలించుకుపోతే చూస్తూ ఊరుకోవాలా ప్రాణాలు పోయినా ఇసుకను తీయనిచ్చే ప్రసక్తేలేదని వారు పేర్కొన్నారు.

## దంతలపల్లిలో జగనన్న సురక్ష

**యల్లనూరు, జూలై 18 ప్రభాతవార్త**



ధృవీకరణపత్రాలను అందచేస్తున్న అధికారులు

మండలంలోని దంతలపల్లి గ్రామంలో మంగళవారం ఎంపిడిఒ వీరాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న సురక్ష అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 132 ధృవీకరణపత్రాలను లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్వేత, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, ఉపసర్పంచు రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే విరాళం

**నల్లచెరువు, జూలై 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గొర్లవాండ్లపల్లి సీతారాముల ఆలయం నిర్మాణం కొరకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి రూ. 50వేలు విరాళంగా పంపడం జరిగింది. ఈ మొత్తాన్ని మండల ఎంపిపి రమణారెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణ స్వామి, డైరెక్టర్ చంద్రా రెడ్డి, ఎంపిటిసి నరసింహా రెడ్డి, మాజీ ఆలయ కమిటీ ఛైర్మెన్ ఎనవంల ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న ఎంపిపి రమణారెడ్డి

## చంద్రబాబును కలిసిన టిఎన్‌ఎస్‌ఎఫ్ నేత రామాంజులనాయుడు



చంద్రబాబునాయుడుతో రామాంజులునాయుడు

**అమడగూరు, జూలై 18 ప్రభాతవార్త**

మండలంలోని మహమ్మదాబాద్ పంచాయతీ నిలువురాతిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర టిఎన్‌ఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు మంగళగిరి తేదేపా కార్యాలయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రామాంజులు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలుగుదేశం పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా వుంటానంటూ భరోసా ఇచ్చినట్లు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారని రామాంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాంబాబు, కిలారి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కుటాల వీరుడు విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన సామకోటి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సామకోటి

**నల్లమాడ జూలై 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుటాలపల్లిలో కుటాల వీరుడు స్వామి విగ్రహ ప్రతిష్ట గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన కుటాలప్ప స్వామీ విగ్రహ ప్రతిష్ట కార్యమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హాజరై భక్తి శ్రద్ధలలతో వేదమంత్రాల మధ్య అర్చకులతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వలంపల్లి రాజారెడ్డికి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతిష్ఠకు విచ్చేసిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుట్టినాగభూషణం నాయుడు, పుట్లరవీంద్ర, శ్యాంసుందర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, కేశప్ప, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలుకుతున్న తోటి ఉపాధ్యాయులు

**నల్లచెరువు, జూలై 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలనందు విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మహమ్మద్‌అలీకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,విధ్యార్థులు కలిసి ఘనంగా సన్మానించి విడ్కోలు పలికారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి తిరుపాల్‌నాయక్ మాట్లాడుతూ మహమ్మద్ అలీ పాఠశాల నందు తమ ఉద్యోగరీత్యా విద్యా బోధన, పాఠశాలలో విధ్యార్థులకు ఇంగ్లీషు అర్థం అయ్యే విధంగా వివిధ కృత్యాలతో బోధించడమే కాకుండా మండల రిఫర్స్‌పర్సన్‌గా సేవలను అందించారని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు ఆటలు, పాటలు మరియు ఇంగ్లీషును బోధించడమే కాకుండా పాఠశాల సాంకేతికంగా సహకారం కూడా అందించారని, పాఠశాలలో బోధన విధానం ప్రవర్తనమాకు ఎంతో ఆదర్శప్రాయంగా ఉపయోగపడిందని ఉపాధ్యాయుడికి ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సిలు మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది, తదితర ఉపాధ్యాయులు, విధ్యార్థులు వీడ్కోలు పలికారు.

## అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే అత్తార్



నారాయణరెడ్డి పార్థీవదేహానికి నివాళులు అర్పిస్తున్న అత్తార్

**తనకల్లు, జూలై 18, ప్రభాతవార్త:**



నారాయణరెడ్డి ఫైల్ ఫోటో

మండల పరిధిలోని సిఆర్‌పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో కదిరి మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్‌బాషా మృతుడు నారాయణ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు ఎప్పుడు మా సహాయ సహకరాలు ఉంటాయని భరోసా ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ నారాయణరెడ్డి తెలుగుదేశంపార్టీలో మంచి నాయకుడు మృతి చెందడంతో బాధాకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాతో పాటు కార్యకర్తలు, నాయకులు మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, వెంకటనారాయణ, కుమార్‌స్వామిరెడ్డి, ఆనంద్, బిసనవారిపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, ప్రసాద్ తదితరులు నారాయణ రెడ్డి పార్థీవదేహానికి నివాళులు అర్పించారు.

## నేడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**నంబులపూలకుంట, జూలై 18, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు మంగళవారం మండల పరిధిలోని వంకమద్ది గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్‌పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎమ్మెల్యే కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపినాయకులు, కార్యకర్తలు,వాలంటీర్‌లు, హాజరవ్వాలన్నారు.

## ఎమ్మెల్యే ఇచ్చిన హామికి కట్టుబడి ఉండాలి

- సిపిఐ, టిడిపి నాయకులు



దీక్షా శిబిరంలో బైఠాయించిన సిపిఐ నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూలై 18, ప్రభాతవార్త**

పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాత్రికేయులకు ఇచ్చిన హామికి కట్టుబడి ఉండాలని సిపిఐ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. ఇంటి నివేశస్థలాల కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల పాత్రికేయులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు మంగళవారంతో 2వ రోజుకు చేరుకున్నాయి. వీరికి సిపిఐ, టిడిపి పార్టీలు మద్దతు తెలియచేశాయి. ఈ సందర్భంగా సిపిఐ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ.... మాట తప్పడం మడమ తిప్పడం అధికార పార్టీ నాయకులకే వర్తిస్తుందని విమర్శించారు. వైకాపా పార్టీ ప్రతిపక్షంలో ఉండగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి 2018లో సంక్రాంతి పండుగకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను ఇంటికి ఆహ్వానించి వారి సమస్యలను తెలుసుకున్నారన్నారు. పాత్రికేయుల సమస్యలు విన్న అతను వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్ క్లబ్, ఆయా మండలాల్లో విలేకరులకు ఇంటి నివేశ స్థలాలు ఇస్తానని హామి ఇచ్చారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా అదిగో ఇస్తాం... ఇదిగో ఇస్తాం అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప ఇంటి పట్టాలు ఇచ్చింది లేదన్నారు. టిడిపి నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి ఇడగొట్టు అంజనేయులు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి పాత్రికేయుల సమస్యలను తక్షణం ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. లేకపోతే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సర్పంచ్ శకంర్‌రెడ్డి మాట్లాడుతూ మాట తప్పం మడం తిప్పం అని సమావేశాల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ అమాయకులను అధికార పార్టీ నాయకులు మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, రైతు సంఘం నాయకులు పూల శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకురాలు రత్నాబాయి, నాయకులు నాగేంద్ర, పుష్పాల రామాంజులు, అంజినప్ప, కే చలపతి, సత్యప్ప, సిద్దమ్మ, వసంతు, గంగులమ్మ, ఆదెమ్మ, రత్నమ్మ, రమణమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో వీకే చిరస్థాయిగా నిలిచిపోయారు

- 26వ వర్ధంతి సభలో సిపిఐ నాయకులు



వికెకు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూలై 18, ప్రభాతవార్త**

విద్యార్థి నాయకుడుగా, కార్మిక నేతగా, రైతు బాంధవుడిగా జిల్లా ప్రజలకు కమ్యూనిస్టు నేత వీకే ఆదినారాయణరెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయా రని పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కాలనీలో మంగళవారం ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. వీకే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ... జిల్లా కమ్యూనిస్టు వ్యవస్థాపకులలో వీకే ఆదినాయణరెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు బావజాలానికి ఆకర్షితుడై విద్యార్థులను రాజకీయాలవైపు తీసువచ్చాడన్నారు. 1943లో కమ్యూనిస్టు పార్టీలో చేరి వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి వీకే అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి అందరికి మార్గదర్శకం అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చలపతి, రైతు సంఘం నాయకులు పూల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు రత్నాబాయి, క్రిష్ణారెడ్డి, నాగరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరమ్మ దేవతకు జ్యోతులు, బోణాలు



బోణాలతో మల్లూరమ్మకు ప్రదిక్షిణ చేస్తున్న భక్తులు

**ఓబుళదేవరచెరువు, జూలై 18, ప్రభాతవార్త**

మండలంలోని సోమావతినది ఒడ్డున కొలువైన గ్రామదేవత మల్లూరమ్మతల్లి ఆలయంలో మంగళవారం నారప్పగారిపల్లి గ్రామస్తులు జ్యోతులు, బోణాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామ ప్రజలు నూతన బుట్టలలో నైవేద్యం తీసుకువచ్చి అమ్మవారికి సమరి ్పంచుకున్నారు. పూజారులు, అర్చకులు మల్లూరమ్మ తల్లికి విశేష పూజలు నిర్వహించారు. ఈ ప్రాంతం అంతా వర్షాలు కురిసి పంటలు సంవృద్ధిగా పండాలని మొక్కుకున్నట్లు గ్రామస్తులు తెలియచేశారు. అనంతరం అమ్మవారి జంతు బలిహరణ చేపట్టారు.

## ఉమెన్ చాందీ సేవలు ఎనలేనివి



మాజీ ముఖ్యమంత్రి ఉమెన్‌చాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కదిరి, జులై 18 ప్రభాతవార్త**

కేరళ మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఉమెన్ చాందీ మృతి చెందడం తీవ్ర విషాధకరమైన విషయమని ఆయన సేవలు ఎనలేనివని ఏపిసిసి కార్యదర్శి కెఎస్.షాన్‌వాజ్ తెలిపారు. మంగళవారం పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ ఛాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షురాలు హరిత, నాయకులు అమీర్‌సాబ్, అష్రఫ్, పవన్, రవితేజ, సనావుల్లా, బాబా, బాబావలీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

